**<u>రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ</u>**

**<u>తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్.</u>**

తేది: 21.11.2016

**<u>పత్రికా ప్రకటన</u>**

పాఠశాల విద్యాశాఖ ద్వారా ఎప్పటికప్పుడు నిర్వహింబడే పాఠ్యపుస్తక రచన, శిక్షణా దీపికల నిర్మాణం, వృత్యాంతర ఉపాధ్యాయశిక్షణ, కంప్యుటర్ ఆధారిత అభ్యసనం, విద్యావిషయక పరిశోధన మొదలైన రంగాలలో జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేయుటకు ఆసక్తికల విద్యావేత్తల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు **www.scert.telangana.gov.in** వెబ్‌సైట్ నుండి తెలుసుకోగలరు.

సంచాలకులు

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ

తెలంగాణ, హైదరాబాద్.

# రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ,

## తెలంగాణ రాష్ట్రం

భారతదేశ రాజ్యాంగం 6–14 సం॥ల వయస్సు గల బాలబాలికలందరికి ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను నిర్దేశిస్తున్నది. విద్యాహక్కు చట్టం బాలబాలికలందరికి నాణ్యమైన విద్యను పొందే హక్కును కల్పించింది.

ఈ సందర్భంలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పనిచేస్తోంది.

నాణ్యమైన విద్యాబోధన జరగాలంటే, ఉత్తమమైన విద్యాప్రణాళిక, చక్కటి పాఠ్యపుస్తకాలు, సమర్థవంతులైన ఉపాధ్యాయులు అవసరం.

మన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, దేశకాల పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యాప్రణాళికలో మార్పులు తీసుకురావడం, తదనుగుణంగా పాఠ్యపుస్తకాల పున:రూపకల్పన చేయడం, ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం విద్యా విషయక పరిశోధనలు చేయడం మొదలైన కార్యక్రమాలను చేపడుతుంది. వీటి నిర్వహణ కోసం రాష్ట్రస్థాయిలోను, జిల్లా స్థాయిలోను రిసోర్స్ పర్సన్స్ అవశ్యకత ఉన్నది. ఇందుకోసం 1 నుండి 10వ తరగతి విద్యార్థుల కొరకు అవసరమైన పాఠ్యపుస్తక రచన, శిక్షణా దీపికల నిర్మాణం, ఉపాధ్యాయ శిక్షణ, కంప్యూటర్ ఆధారిత అభ్యసనం (CAL) విద్యా విషయక పరిశోధన మొదలైన రంగాలో రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేయుటకు, ఆసక్తి మరియు అనుభవం కల విశ్రాంత ఉపాధ్యాయులు మరియు విద్యావేత్తల నుండి దరఖాస్తులు కోరడమైనది.

బాలబాలికల సమగ్ర మూర్తిమత్వ వికాసమే విద్య యొక్క ప్రధాన లక్ష్యం. కాబట్టి విద్యార్థులకు పాఠ్యపుస్తకాల ద్వారా, వాటిలోని పాఠ్యాంశాల ద్వారా మనం అందిస్తున్న విషయ పరిజ్ఞానంతో పాటు అనేక ఇతర కార్యక్రమాల నిర్వహణ ద్వారా బాలబాలికల వివిధ మూర్తిమత్వాంశాల వికాసానికి కృషి చేయవలసి ఉంటుంది.

విద్యార్థులలో పెంపొందించదగిన మూర్తిమత్వాంశాలకు కొన్ని ఉదాహరణలు.

- విలువలను పెంపొందించుట (Developing values)
- క్రమశిక్షణను పెంపొందించుట (Developing discipline)
- శరీరదారుఢ్యతను పెంపొందించుట (Developing physical strength)
- పరికరాల వినియోగ సామర్థ్యం (Manipulative skills)

- చిత్రలేఖనం (Drawing skills)
- పాటలు పాడడం (Singing skills)
- నటనా నైపుణ్యాలు (Theatre skills/ Drama skills)
- భాషణా నైపుణ్యం (Speaking skills)
- లేఖనానైపుణ్యం (Writing skills)
- ఇతరములు

ఇటువంటి వివిధ రంగాలకు సంబంధించిన వికాసాన్ని పిల్లల్లో కలిగించుటకు కావలసిన బోధనా సామగ్రి నిర్మాణం, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, రిసోర్స్ పర్సన్స్‌ను తయారు చేయుట మొదలగు కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడగలిగే వివిధ రంగాలలో అనుభవం గల వ్యక్తులు సమాజంలో ఎందరో ఉంటారు. అటువంటి వ్యక్తులను గుర్తించి, వారి సహకారంతో బాలల్లో వివిధ రంగాలకు సంబంధించిన నైపుణ్యాల వికాసానికి అవకాశం కల్పించాలని, తద్వారా బాలబాలికల సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి అవకాశం కల్పించాలని విద్యాశాఖ భావిస్తోంది. దీని కోసం వివిధ రంగాల్లో అనుభవం, ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కూడా పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ రాష్ట్రం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పంపవలసిన ఈ మెయిల్ ఐడి tgscert@gmail.com.

# దరఖాస్తు నమూనా

1) పూర్తి పేరు :

2) లింగం (పు/స్త్రీ) :

3) తండ్రి పేరు :

4) విద్యార్హతలు :

5) పుట్టిన తేది :

6) వయస్సు (సం॥లో) :

7) చేసిన, చేస్తున్న వృత్తి/ఉద్యోగము :

ఎ) ఉద్యోగ/వృత్తి అనుభవము సం॥లో :

బి) కార్యాలయ చిరునామా :

8) అనుభవరంగం (రచన/శిక్షణ/పరిశోధన/ఇతరము) :

9) అనుభవం (సం॥లో) :

10) సేవలందించగల రంగము (లు) :

1) :

2) :

3) :

11) ప్రచురించిన రచనలు/సాధించిన విజయాలు :

1) :

2) :

12) పనిచేస్తున్న సంస్థ, జిల్లా :

13) సెల్ నెం.(లు) :

14) ఈ మెల్ ఐడి :

15) ఆధార్ నెంబర్ :

15) చిరునామా :

16) అభ్యర్థి సంతకం, తేది :